



కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతున్న సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, విజయ్

పూర్తి కాని పాఠాలు

- వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత
- సమీపిస్తున్న పది పరీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పదో తరగతి వార్షిక పరీక్షలకు మార్చి నెలలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వం టైం టేబుల్‌ను విడుదల చేసింది. ఇప్పటి వరకూ పాఠాలు పూర్తి కాలేదు. ఉపాధ్యాయుల కొరత వేధిస్తుండటంతో పాఠాలు పూర్తి కావడం సందిగ్ధంగా మారింది. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...

పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. మార్చి 18 నుంచి 30 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబరు నెలాఖరు లోపు పాఠాలు పూర్తి కావాలి. జనవరి మొదటి వారం నుంచి వంద రోజుల ప్రణాళిక అమలుకు చర్యలు చేపట్టాలి. ఇప్పటి వరకు చాలా పాఠశాలల్లో 60 శాతం సిలబస్ పూర్తి చేశారు. వచ్చే 20 రోజుల్లో సెలవులు ఎక్కువగా ఉన్నాయి. మిగిలిన రోజుల్లో 40 శాతం పాఠాలు పూర్తి చేయడం కష్టమే 'వంద' రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయనంటే గతేడాది మాదిరిగానే ఫలితాల జాబితాలో కర్నూలు, నంద్యాల జిల్లాలు చివరి స్థానంలో నిలవడం ఖాయమని విద్యా నిపుణులు పేర్కొంటున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధిస్తామని అధికారులు ఏటా దీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పోల్చితే ఉమ్మడి కర్నూలు జిల్లా చివరి స్థానంలోనే ఉంటోంది. 2021-22లో ఉమ్మడి జిల్లా పరిధిలో ఫలితాలు ప్రకటిం చగా 58 శాతం ఫలితంతో 11వ స్థానంలో నిలిచింది. 230422-23లో కర్నూలు, నంద్యాల జిల్లాలకు వేర్వేరుగా ఫలితాలు ప్రకటించారు. కర్నూలు జిల్లా 60.50 శాతంతో 25వ స్థానం, నంద్యాల 60.39 శాతంతో 26వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్నత పాఠశాలల్లో 14,618 పోస్టులు ఉండగా 11,016 మంది విధులు నిర్వహిస్తున్నారు. నంద్యాల డివిజన్‌లో 368, డోన్ డివిజన్‌లో 461, కర్నూలు డివిజన్‌లో 434, ఆదోని డివిజన్ పరిధిలో 1438 మంది ఉపాధ్యాయుల కొరత ఉందని విద్యాశాఖ లెక్కలు చెబుతున్నాయి. కర్నూలు, డోన్, నంద్యాల డివిజన్లలో 50 శాతం ఖాళీలుండగా ఆదోని డివిజన్‌లో 50 శాతం మంది ఉపాధ్యాయులు అవసరమని అధికారులు చెబుతున్నారు. గణితానికి సంబంధించి ఆదోని డివిజన్‌లో 31 మంది, కర్నూలు డివిజన్‌లో 21 మంది, నంద్యాల డివిజన్‌లో 14 మంది, డోన్ డివిజన్‌లో ఆరుగురు ఉపాధ్యాయులు కొరత ఉన్నారు. భౌతిక శాస్త్రానికి సంబంధించి ఆదోని డివిజన్‌లో 23 మంది, కర్నూలు, నంద్యాల డివిజన్లలో ఏడుగురు, డోన్ డివిజన్‌లో ముగ్గురు ఉపాధ్యాయుల కొరత ఉంది. జీవశ్రాస్తానికి సంబంధించి ఆదోని డివిజన్‌లో 24 మంది, కర్నూలు డివిజన్‌లో 9 మంది, నంద్యాల డివిజన్‌లో ఏడుగురు, డోన్ డివిజన్‌లో ముగ్గురు ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు. సాంఘిక శాస్త్రానికి సంబంధించి ఆదోని డివిజనలో 11, కర్నూలు డివిజన్‌లో 17, నంద్యాల డివిజన్‌లో ఏడుగురు ఉపాధ్యాయులు కొరత ఉన్నారు. ఇంగ్లీష్‌కు సంబంధించి ఆదోని డివిజన్‌లో 151 మంది, కర్నూలు డివిజన్‌లో 13, నంద్యాల డివిజన్‌లో 10, డోన్ డివిజన్‌లో ముగ్గురు ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు. తెలుగుకు సంబంధించి అత్యధికంగా ఉపాధ్యాయ ఖాళీలున్నాయి. ఆదోని డివిజన్‌లో 75 మంది, కర్నూలు డివిజన్‌లో 32 మంది, నంద్యాల డివిజన్‌లో 26 మంది, డోన్ డివిజన్‌లో 17 మంది ఉపాధ్యాయుల కొరత ఉంది. హిందీకి సంబంధించి కూడా అత్యధికంగా ఖాళీలు ఉన్నాయి. ఆదోని డివిజన్‌లో 106 మంది, కర్నూలు డివిజన్‌లో 26 మంది, నంద్యాల డివిజన్‌లో 25 మంది, డోన్ డివిజన్‌లో 39 మంది ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు. ఉపాధ్యాయుల కొరత, నాడు-నేడు పనుల నిర్వహణ, బోధనేతర పనులు ఇబ్బందికరంగా మారాయని సీనియర్ ఉపాధ్యాయులు చెబుతున్నారు. పదో తరగతి విద్యార్థులకు పాఠాలు ఇప్పటి వరకూ పూర్తి కాలేదు. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.



సిలబస్ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి



తక్షణమే ఉపాధ్యాయులను కేటాయించాలి. సిలబస్ పూర్తయ్యేలా చూడాలి. డిఇఒకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలి. ఇప్పటి నుంచైనా ప్రత్యేక తరగతులు నిర్వహించి త్వరగా సిలబస్ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి.

- ఎస్.అబ్దుల్లా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.

జనవరిలోపు పూర్తి చేసేందుకు చర్యలు



జనవరిలోపు సిలబస్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఫిబ్రవరిలో ప్రీ ఫైనల్ పరీక్షలు ఉంటాయి. వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాం. వచ్చే ఏడాది జరిగే పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటాం. **- వెంకట రంగారెడ్డి, కర్నూలు డిఇఒ**

ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్ డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం రెండో రోజు కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో ధర్నా నిర్వహించారు. జెఎసి అధ్యక్షులు చంద్రశేఖర్ రాజు అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, విజయ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్ కింద పని చేసే ఉద్యోగులను కాంట్రాక్టు ఉద్యోగులుగా పరిగణించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే నోటిఫికేషన్లలో ఎస్ఎస్ఎ ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. పార్ట్ టైం విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. జెఎసి నాయకులు రఫీ, సాయిబేష్, రెహమాన్, భాస్కర్ పాల్గొన్నారు.

రేషన్ వాహనాలకు జియో ట్యాగింగ్ తప్పనిసరి

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో రేషన్ పంపిణీ చేసే వాహనాలన్నింటికీ జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. గురువారం కలెక్టర్ పలువురు అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రేషన్ వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీలో వలంటీర్లు వెళ్లడం లేదని ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందువల్ల ఈ ప్రక్రియ సక్రమంగా జరిగేలా పౌర సరఫరాల శాఖ చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఒక యాప్ ద్వారా లొకేషన్‌ను జియో ట్యాగింగ్ చేసి వలంటీర్ పరిధిలోని అందరూ కార్డుదారులకు రేషన్ పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వలంటీర్ల ద్వారా ఈ ప్రక్రియ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఒలు, తహశీల్దార్లను ఆదేశించారు. వలంటీర్లు పాల్గొనకపోతే లొకేషన్ అనుసరించి వారిపై చర్యలు తీసుకోవాలని జెసి ఆదేశించారు. రీసర్వేకు సంబంధించి 160 గ్రామాల్లో గ్రౌండ్ వ్యాలిడేషన్ పనులు పూర్తయినందున, స్టోన్ ప్లాంటేషన్ పనుల్లో పురోగతి తీసుకు రావాలని ఆదేశించారు.

చలనం లేని ప్రభుత్వం

- మానవహారంగా నిలబడి అంగన్వాడీల నిరసన

- 10వ రోజూ కొనసాగిన సమ్మె - సిఐటియు, ఎఐటియుసి, కాంగ్రెస్ మద్దతు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు పది రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేదని నాయకులు మండిపడ్డారు. గురువారం అంగన్వాడీల సమ్మె 10వ రోజూ సాగింది. కర్నూలు నగరంలోని ధర్నా చౌక్ కృష్ణదేవరాయల విగ్రహం దగ్గర రోడ్డుపైన మానవహారంగా నిలబడి నిరసన చేపట్టారు. సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు, ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఈ.పుల్లారెడ్డి, జిల్లా నాయకులు ఎం.నాగరాజు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిలేటి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం.రాజు, శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర నాయకులు పి.నిర్మల, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, డిసిసి అధ్యక్షులు బాబురావు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న, ఐద్వా నగర కార్యదర్శి కె.అరుణ, సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు.



కర్నూలులో మానవహారంగా నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



సమ్మెకు మద్దతుగా మాట్లాడుతున్న నాయకులు

ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్వాడీలు గత 10 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వంలో కొంచెం కూడా చలనం రాకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. విధులు నిర్వహిస్తూ చనిపోయిన అంగన్వాడీల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడం కోసం కేవలం రూ.300 కోట్లు అవసరమవుతుందని తెలిపారు. విశాఖపట్నంలో జగన్మోహన్ రెడ్డి విలాసవంతమైన గెస్ట్ హౌస్ నిర్మాణానికి ఖర్చు పెట్టిన రూ.450 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. అంగన్వాడీల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం దిగి వచ్చే వరకు మద్దతుగా నిలబడతామని హామీ ఇచ్చారు. అనంతరం ధర్నాచౌక్, శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం దగ్గర రోడ్డుపై మానవహారంగా నిలబడి, నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. అంగన్వాడీల సమ్మెను ఉత్తేజ పరుస్తూ ప్రజానాట్యమండలి కళాకారులు ఎం.రాజు, బతుకన్న, సుంకన్న, చిట్టి, సుబ్బరాయుడు, నాగన్న పాటలు పాడారు. చిన్న వ్యాపారుల సంఘం (సిఐటియు) నగర కార్యదర్శి ఎస్ఎమ్‌డి.రఫీ, ఐద్వా నగర నాయకులు ఈఎల్ఎస్.రత్నమ్మ, ఆటో యూనియన్ (ఎఐటియుసి) నగర అధ్యక్షులు ఎన్.రాము, అంగన్వాడీ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు రేణుకమ్మ, బాలదుర్గమ్మ సౌభాగ్యమ్మ, ధనలక్ష్మి, అంగన్వాడీ (ఎఐటియుసి) జిల్లా నాయకులు చౌడేశ్వరి, రుక్మిణి, సరస్వతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధాకర్‌ను అడ్డుకున్న అంగన్వాడీలు

గూడూరులో అంగన్వాడీలు కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్‌ను అడ్డుకున్నారు. గూడూరులో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె పదో రోజుకు చేరుకుంది. ముందుగా గూడూరుకు వచ్చిన కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డికి సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు వినతిపత్రం అందజేశారు. కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... అంగన్వాడీల సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హామీఇచ్చారు. అనంతరం గూడూరుకు వచ్చిన కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌ను అంగన్వాడీలు అడ్డుకొని రోడ్డుపై బైఠాయించారు. దాదాపు అరగంటసేపు అంగన్వాడీలు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ... సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అంగన్వాడీలు శాంతించి సమ్మె శిబిరానికి చేరుకున్నారు. సమ్మెకు కాంగ్రెస్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త దామోదరం రాధాకృష్ణ సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలకు మున్సిపల్ కార్మికులు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ నాయకులు ఇందుమతి, సునంద, అరుణ, రాజేశ్వరి, మహేశ్వరి, సిఐటియు నాయకులు జె.మోహన్, కాంగ్రెస్ నాయకులు రామాంజనేయులు, బెళగల్, గూడూరు నాయకులు, మున్సిపల్ కార్మికులు మనోహరమ్మ, శాంతన్న, అంగన్వాడీ యూనియన్ నాయకులు మద్దమ్మ, అనంతమ్మ, రత్నమ్మ, మంజుల, అన్నామని పాల్గొన్నారు.



గూడూరులో ఎమ్మెల్యే సుధాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.అరుణమ్మ

అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సమస్యలను పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్. అలివేలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల నిరవధిక సమ్మెకు మద్దతుగా ఐద్వా ఆధ్వర్యంలో గురువారం కార్మిక కర్షక భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అరుణమ్మ అధ్యక్షత వహించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, నాయకులు ఈఎల్ఎస్.రత్నమ్మ, ఎస్‌యుసిఐ మహిళా విభాగం నాయకురాలు తేజోవతి మాట్లాడారు. అంగన్వాడీలు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, ముఖ్యమంత్రి సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని చెప్పారు. హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. సర్వీస్‌లో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న సెంటర్ల అద్దెలు, 2017 టిఎ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని తెలిపారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రీస్కూల్ బలోపేతం చేసి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో ఐద్వా నాయకులు పిఎస్.సుజాత, పర్వీన్, స్వాతి, ధరణి తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ 1, 3, 5వ సెమిస్టర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వర్సిటీ పరీక్షల విభాగం డీన్ ఎన్ నరసింహులు గురువారం వెల్లడించారు. 67 పరీక్ష కేంద్రాల్లో రెగ్యులర్ కింద మొత్తం 26,773 విద్యార్థులు, సప్లమెంటరీ కింద 24,390 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని వెల్లడించారు.

మోడీ ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులందరూ కలిసి రావాలి

- నిరసనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనండి

- ఎంపిల సస్పెన్షన్‌పై ఇండియా ఫోరం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

మోడీ నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులందరూ కలిసి రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవన్లో ఇండియా పోరం సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు ఎస్ రసూల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, నగర కార్యదర్శిలు టి. రాముడు, ఎం రాజశేఖర్ పాల్గొన్నారు. సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం నియంతృత్వ చర్యలకు పాల్పడుతోందని, దీనికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులందరూ కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 22న కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. 141 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం పార్లమెంట్ చరిత్రలో మొదటిసారి అని, ఇటువంటి నియంతృత్వ పోకడలను ప్రజలు తిప్పికొట్టాలని, 2024లో బిజెపికి తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపాలని ఆయన కోరారు. ఈ నెల 13న భారత నూతన పార్లమెంటుపై జరిగిన దాడి భద్రత వైఫల్యాలకు నిదర్శనమని ఆయన అన్నారు. ప్రశ్నించిన పార్లమెంటు సభ్యులపై సస్పెండ్ చేసి గెంటి వేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం అని, దీనికి వ్యతిరేకంగా జరిగే ఎటువంటి ఇండియా ఫోరం ఇచ్చిన పిలుపులో వామ పక్షాలతో పాటు కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ తదితర పార్టీలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




సమావేశంలో మాట్లాడుతున్న కె.ప్రభాకర్ రెడ్డి

పత్తికొండ అసెంబ్లీ టికెట్ మాకే

- పోచమిరెడ్డి సేవాదళ్ వ్యవస్థాపకులు మురళీధర్ రెడ్డి

ప్రజాశక్తి - పత్తికొండ

పత్తికొండ అసెంబ్లీ టికెట్ వైసిపి అధిష్టానం తమకే కేటాయిస్తుందని పోచమి రెడ్డి సేవాదళ్ వ్యవస్థాపకుడు, వైసిపి సీనియర్ నాయకుడు పోచమిరెడ్డి మురళీధర్ రెడ్డి తెలిపారు. గురువారం పత్తికొండలోని పోచమి రెడ్డి సేవాదళ్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన ఘనంగా నిర్వహించారు. అనంతరం పత్రికా విలేకరుల సమావేశంలో మురళీధర్ రెడ్డి మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో 30 ఏళ్ల తమకు అనుబంధం ఉందన్నారు. తమ కుటుంబానికి నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పత్తికొండ ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని చెప్పినా తీసుకోలేదని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పత్తికొండ అసెంబ్లీ టికెట్ తమకే కేటాయిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పత్తికొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. మహిళలకు పత్తికొండలో ఉచిత బస్ సర్వీసును నడుపుతానని చెప్పారు. పోచమి రెడ్డి సేవాదళ్ సభ్యత్వం కలిగి ఉన్న మహిళలకు గ్యాస్ సబ్సిడీ రూ. 200 ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి అనిత, సరోజ, వార్డు మెంబర్లు లైట్ నాగరాజు, గూడ సావిత్రి, బోడ శీను, రామానాయుడు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోచమిరెడ్డి మురళీధర్ రెడ్డి

వంటావార్పుతో అంగన్వాడీల నిరసన

ప్రజాశక్తి - కోడుమూరు

తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం 10వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా కోడుమూరు మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారు. అనంతరం వంట చేసుకుని పది సంఖ్య రూపంలో కూర్చుని భోజనం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు వీరన్న, గఫూర్ మియా మాట్లాడారు. సిఎం జగన్మోహన్ రెడ్డి తన జన్మదిన వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా ఎంత ఆర్భాటంగా జరుపుకుంటున్నారో లక్షలాదిమంది అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి హామీలు ఇంతవరకు ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను విరమించేది లేదని, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విజయభారతి, సూలమ్మ, హైమావతి, అరుణ, రజియ, భాగ్యమ్మ, ఫాతిమా, అంగన్వాడీలు పాల్గొన్నారు. **వెల్దుర్తి :** వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసు దగ్గర వంటా వార్పుతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెల్దుర్తి, క్రిష్ణగిరి ప్రాజెక్టు కార్యదర్శి చాందిని, ఈదమ్మ, వరలక్ష్మి, సుజాత, ఉమాదేవి, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు. **మద్దికెర :** మండల కేంద్రంలో అంగన్‌వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని వినతి పత్రం సమర్పించారు. అంతకుముందు 11వ అంగనవాడి కేంద్రం తలుపులు పగలగొట్టడానికి మహిళ పోలీసులు ప్రయత్నించగా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు మహిళా పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి రాముడు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మొండి వైకిరిగా వెళితే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



వంటావార్పు చేపడుతున్న నాయకులు, అంగన్‌వాడీలు



ట్యాబ్‌లను అందజేస్తున్న నగర్ మేయర్, ఎమ్మెల్యే

ప్రతి విద్యార్థికీ విద్య హక్కుగా అందాలి

- మేయర్ బివై రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : ప్రతి విద్యార్థికీ విద్య హక్కుగా అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని కర్నూల్ నగర మేయర్ బివై రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నగర మేయర్ బివై రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వెంకట రంగారెడ్డిలు పాల్గొని విద్యార్థులక ట్యాబ్‌లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిజిటల్ టెక్నాలజీతో కూడిన విద్యను అందించేందుకు విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశామన్నారు. అనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డి బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : వైసిపి కర్నూలు జిల్లా కార్యాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు హఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, నగర మేయర్ బి.వై రామయ్య, అహ్మద్ అలీ ఖాన్, పార్టీ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు కలిసి కేక్ కటింగ్ చేశారు. **రాయల్ ఫంక్షన్ హాల్లో :** ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, వైఎస్సార్ సేవా దళ్ జిల్లా అధ్యక్షులు కేదార్ నాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ కట్ చేశారు. మాజీ మేయర్ బంగి అనంతయ్య, వార్డు ఇన్చార్జి వెంకటేశ్వరమ్మ, ఆదిశేషు, వసంత్ కుమార్, సుగుణ, నాగమణి, దినకర్, శంకర్, శ్రీపతి, మధు తదితరులు పాల్గొన్నారు.



వైసిపి జిల్లా కార్యాలయంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న ఎమ్మెల్యేలు, నాయకులు

నవరత్నాలకు మించి మేనిఫెస్టో

- మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైసిపి ఇన్‌ఛార్జీ జయమనోజ్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

నవరత్నాలకు మించి మేనిఫెస్టోను మార్చిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడుదల చేస్తారని మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జయమనోజ్ రెడ్డి తెలిపారు. గురువారం ఆదోనిలోని 39వ వార్డులో 'ఏపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే నవరత్నాల ద్వారా పేదలు అభివృద్ధి చెందాలని కృషి చేస్తున్నారని చెప్పారు. వృద్ధులకు జనవరి నుంచి పింఛను రూ.3 వేలకు పెంచుతారన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, జెసిఎస్ కన్వీనర్ ఫయాజ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, సింహం నాగేంద్ర, నాల్గింట్ల లక్ష్మినారాయణ, సచివాలయ కన్వీనర్లు అబ్దుల్ రషీద్, రామకృష్ణ, జరీనా, బోయ చంద్ర, బ్రహ్మా, రామాంజి, జనార్దన్, జనార్దన్, తాయన్న, వీరాంజి పాల్గొన్నారు.

ఎఐటియుసిలో చేరిక అవాస్తవం

- యుఇఇయు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న

ప్రజాశక్తి - ఆదోని

సిఐటియు నుంచి ఎఐటియుసిలోకి 60 మంది పోవడం అనేది పూర్తిగా అవాస్తవమని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యుఇఇయు) జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న తెలిపారు. గురువారం సంఘం నాయకుల సమావేశం యూనియన్ డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు, ఈరన్న, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నాగరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సిఐటియు నుంచి ఎఐటియుసిలోకి పోవడం అనేది పూర్తిగా అవాస్తమని, మెంబర్స్ ఎక్కడా పోలేదని తెలిపారు. వారంతా వైఎస్ఆర్ యూనియన్ వారని చెప్పారు. జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, అనిల్, దేవేంద్రప్ప, మాబు, సోమశేఖర్, నరసన్న, ఆంజనేయులు, బాష పాల్గొన్నారు.

వృద్ధులకు కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎఎన్ఎం

'జగనన్న ఆరోగ్య సురక్ష'లో చికిత్స చేయించుకుని వైద్యుల సూచనలు మేరకు కంటి జబ్బులున్న ఇస్వీ గ్రామ వృద్ధులు సుమారు 33 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు ఎఎన్ఎం విజయలక్ష్మి గురువారం తెలిపారు. వృద్ధులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు గోవిందు రెడ్డి, ఇస్వి పీర్ సాబ్, ఆరెకల్లప్ప, ఎంఎల్‌హెచ్‌పి పద్మావతి, ఆశా వర్కర్లు లక్ష్మీ, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

రైతు లేనిదే.. రాజ్యం లేదు...

- నారాయణ ప్రిన్సిపల్ జాఫర్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్



రైతులతో మాట్లాడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

రైతు లేనిదే రాజ్యం లేదని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ జాఫర్ తెలిపారు. ఆదోనిలోని నారాయణ పాఠశాలలో గురువారం రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలే అందరికీ ఆహారంగా వస్తున్నాయని తెలిపారు. దేశానికి రైతు వెన్నెముక అని పేర్కొన్నారు. రైతుల వేషధారణలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి రైతుల సమస్యలను ఉపాధ్యాయులు అడిగి విద్యార్థులకు వివరించారు. అనంతరం రైతులకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. విపి కృష్ణవేణి పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం

ప్రజాశక్తి - కోసిగి



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సిబ్బంది

జెవివి ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా గురువారం చెకుముకి మండల స్థాయి పరీక్షను కోసిగి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ముందుగా బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్ చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. చెకుముకి మండల స్థాయి పరీక్ష పోటీల్లో కోసిగి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, మౌంట్ కార్మెల్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానాల్లో నిలిచారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు వచ్చే నెలలో కర్నూలులో జరిగే జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా ఉపాధ్యక్షులు శంకరయ్య మాట్లాడారు. సమాజం శాస్త్రీయంగా ఎదగాలంటే సమాజంలోని పౌరులు, విద్యార్థులు ఆధునిక సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. మండలస్థాయి, పాఠశాల స్థాయి విజేతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు.

'కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, ఇస్మాయిల్, జయరాజు, సిఐటియు మండల కార్యదర్శి బి.రాముడు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ అప్కాస్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సమస్యలను పరిష్కరించాలని ఈనెల 26 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మునీంద్ర, పల్లవి రాజు, పెద్ద కేశన్న, సాల్మన్, వీరేష్, తిక్కయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

- 10వ రోజు అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి - ఆదోని

సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఈవైపు చూడకుండా మొద్దునిద్ర వహిస్తోందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్.డి.అంజిబాబు మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గురువారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి, జానకి అధ్యక్షతన ఆదోనిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 10వ రోజు సమ్మె కొనసాగించారు. సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఎఐటియుసి పట్టణ నాయకులు టి.వీరేష్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడారు. తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇస్తామన్న హామీని నెరవేర్చాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్లు పద్మ, రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, మీనా కుమారి, రజ్వానా, శారద, ఈరమ్మ, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. **కోసిగి** తహశీల్దార్ కార్యాలయం ముందు వంటావార్పు చేస్తూ ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీల చేస్తున్న సమ్మెకు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్వాడీలు ఆందోళన చేస్తున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. సిఐటియు మండల కార్యదర్శి వీరేష్, శ్రీనివాసులు, చిన్నారెడ్డి, అంగన్వాడీ యూనియన్ నాయకులు హెప్సిబారాణి, లసమ్మ, వరలక్ష్మి, భాగ్యమ్మ, లక్ష్మి, యు.లక్ష్మి, పద్మ సుజాత, సువర్ణ, భీమలింగమ్మ, దేవి, పెద్దక్క, నాగలక్ష్మి, నాగరత్న, రాణి, ప్రేమమ్మ, ఇందిర, ఈరమ్మ, మద్దమ్మ పాల్గొన్నారు. **ఆలూరులో** అంబేద్కర్ సర్కిల్లో మానవహారం నిర్వహించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణస్వామి, అంగన్వాడీ యూనియన్ తాలూకా కార్యదర్శి జయశ్రీ మాట్లాడారు. అంగన్వాడీల సమ్మెకు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు అశోక్, చెన్నప్ప, కోటప్ప, తిమ్మప్ప, రాజు మద్దతు తెలిపారు. సిఐటియు తాలూకా నాయకులు కృష్ణ, షాకీర్, డివైఎఫ్ఐ నాయకులు వైనా, గోవర్ధన, అంగన్వాడీ యూనియన్ నాయకులు భారతి, లీలావతమ్మ, సరోజమ్మ, బాలరంగమ్మ, లక్ష్మీ, నరసక్క, సుజాత, ప్రభావతి, పుష్పవతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **పెద్దకడబూరు** తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆదోని రహదారిపై రాస్తారోకో నిర్వహించి వంటావార్పు చేపట్టారు. సిఐటియు గౌరవాధ్యక్షులు తిక్కన్న, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కురువ నరసింహులు, నాయకులు లోకేష్, జోసెఫ్, పరమేష్, అంగన్వాడీ యూనియన్ నాయకులు జయమ్మ, రత్నమ్మ, లిల్లెమ్మ, అయ్యమ్మ పాల్గొన్నారు. **కౌతాళంలో** భిక్షాటన చేపట్టారు. విజయలక్ష్మి, కాసింబి, దీప్తి, చాముండి పాల్గొన్నారు. ఈ సమ్మెకు ఆర్‌టిసి డ్రైవర్స్, కండక్టర్స్ యూనియన్ మద్దతు తెలిపింది. **మంత్రాలయంలోని** రాఘవేంద్ర సర్కిల్లో సిఐటియు మండల కార్యదర్శి హెచ్.జయరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి సమస్యలను విన్నవించారు. సమస్యలుంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. **ఎమ్మిగనూరులో** అంగన్వాడీలు చేపట్టిన సమ్మె పదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, మల్లెల గ్రూప్ అధినేత మల్లెల ఆల్ఫ్రెడ్ రాజా, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవింద, రాముడు, ఎఐటియుసి మండల కార్యదర్శి పి.తిమ్మగురుడు, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి బి.గోవర్ధనమ్మ, అర్బన్ కార్యదర్శి ఎస్.నాగలక్ష్మి, శోభారాణి, కృష్ణవేణి, గోనెగండ్ల మండల కార్యదర్శి నీరజ మాట్లాడారు. ఎస్‌డిపిఐ, ఎంపిజె జిల్లా నాయకులు ఖాద్రీ బాషా, హుస్సేన్ బాషా, షరీఫ్, పౌర హక్కుల సంఘం నాయకులు గణేష్, మాల మహానాడు నాయకులు నరసన్న మద్దతు తెలిపారు. అంగన్వాడీలు శైలజ, బసమ్మ, మల్లీశ్వరి, నాగేశ్వరమ్మ, మేరీ, పద్మలత, ప్రభావతి, గోనమ్మ, లక్ష్మి, యుఎమ్.నాగలక్ష్మి, గాయత్రి, వెంకటలక్ష్మి, జయమ్మ పాల్గొన్నారు.



ఆదోనిలో మాట్లాడుతున్న అంజిబాబు



కోసిగిలో మాట్లాడుతున్న వెంకటేశులు



మంత్రాలయంలో ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న అంగన్వాడీలు



ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

- రైతుసంఘం, వ్యకాస వినతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కరువుతో అల్లాడుతున్న రైతులను, కౌలురైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకోవడానికి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని రైతుసంఘం, వ్యకాస నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రైతుసంఘం, వ్యకాస ఆధ్వర్యంలో గనేకల్లు, కుప్పగల్లు, జాలిమంచి, దొడ్డనకేరి, మాంత్రికి, సంతేకుడ్లూరు, పెద్దహరివాణం, ఢణాపురం సచివాలయాల ముందు ఆందోళన చేపట్టారు. ఆయా సచివాలయాల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న మాట్లాడారు. జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. దిగుబడి పూర్తిగా తగ్గిపోయి రైతులు, కౌలు రైతులు నష్టపోయారని చెప్పారు. వారిపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు మరింత నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు సహాయక చర్యలు భాగంగా ప్రతి ఎకరాకూ రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు పంట నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. రైతుసంఘం మండల అధ్యక్షులు కె.శేఖర్, వ్యకాస మండల అధ్యక్షులు రంగనాథ్, నాయకులు గోవిందు, హనుమంతు రెడ్డి, బాష, వెంకటేష్, కమల్నాథ్, నరసింహులు, హుస్సేని పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'కు అందరూ సిద్ధం కావాలి

ప్రజాశక్తి - నందవరం

ఈనెల 26 నుంచి మొదలుకానున్న 'ఆడుదాం ఆంధ్ర'కు అందరూ సిద్ధం కావాలని ఎంపిడిఒ దశరథ రామయ్య తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో మండల విద్యాశాఖాధికారులు, మండల విస్తరణ అధికారి, ఫిజికల్ డైరెక్టర్స్, ఎంపిడిఒ సమావేశం నిర్వహించారు. 26 నుంచి జరిగే 'ఆడుదాం ఆంధ్ర'లో భాగంగా జట్లను ఏర్పాటు చేసుకోవడం, మైదానాలను తయారు చేసుకోవడంపై సమీక్షించారు. ఎంఇఒలు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్, ఇఒఆర్‌డి ఈశ్వరయ్య స్వామి, హెడ్ కానిస్టేబుల్ పరమేష్ పాల్గొన్నారు.

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచి విరుపాక్షి రెడ్డి

ప్రజాశక్తి - నందవరం

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి నాయకులు, ముగతి సర్పంచి విరుపాక్షి రెడ్డి, ఎంఇఒలు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ తెలిపారు. గురువారం మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ముగతి ఎపి మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అధ్యక్షతన ఎంఇఒల చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఇఒఆర్‌డి ఈశ్వరయ్య స్వామి పాల్గొన్నారు.

ఆస్పరి : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని ఉద్దేశంతో ట్యాబ్‌లు పంపిణీ చేసిందని ఎంఇఒ తిరుమలరావు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 130 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు కాశయ్య, బాబు, అల్లెన్న, అల్తాఫ్, వెంకన్న, శివకుమార్ పాల్గొన్నారు.

ఆస్పరిలో మంత్రి సోదరుని వీరంగం

- విరుపాక్షి గ్రూపు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల చించివేత

- కవరేజ్‌కు వెళ్లిన ఆంధ్రజ్యోతి విలేకరిపై దాడి

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు హాజరైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ సోదరుడు, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ నారాయణ గురువారం వీరంగం సృష్టించారు. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆస్పరిలో చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి గ్రూపు భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. ఆస్పరిలో విరుపాక్షి గ్రూపు భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిసి, మంత్రి జయరామ్ గ్రూపు కూడా అందుకు పోటీగా కార్యక్రమం ఏర్పాటు చేసింది. మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, నారాయణ, తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. స్థానిక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమం ముగించుకొని వెళ్తున్న సమయంలో ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, ఆయన గ్రూపు ఒక్కసారిగా విరుపాక్షి గ్రూపు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపేశారు. ఈ సంఘటనను చిత్రీకరించేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోతి విలేకరి శివకేశవపై విచక్షరహితంగా దాడి చేశారు. తాను విలేకరినని చెబుతున్నా వినకుండా పిడుగులు గుద్దారు. అక్కడ నుంచి తప్పించుకున్న విలేకరిపై స్వయంగా గుమ్మనూరు నారాయణ దాడి చేశారు.

భగ్గుమన్న గ్రూపు పోరు

ఆలూరు తాలూకాలో మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు, చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి మధ్య ఉన్న గ్రూపు పోరు మరోసారి బయటపడింది. మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు టికెట్ రాదని బహిరంగ చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ సంఘటన ఎటువైపు దారి తీస్తుందోనని వైసిపి శ్రేణులు ఆందోళనకు గురవుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఇరువురి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి.

గుమ్మనూరు నారాయణపై కేసు నమోదు

మండలంలోని బినిగేరి సర్పంచి వెంకటేష్‌పై గుమ్మనూరు నారాయణ దాడి చేశారని ఆస్పరి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

విలేకరిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- ఎపియుడబ్ల్యుజె

ఆంధ్రజ్యోతి విలేకరి శివ కేశవపై దాడి చేసిన ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, ఆయన అనుచరులను అరెస్టు చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎపియుడబ్ల్యుజె జిల్లా కార్యవర్గ సభ్యులు నాగన్న, మండల అధ్యక్షులు శీను, కార్యదర్శి మురళీ కోరారు. ఎస్ఐ వరప్రసాద్, తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందజేశారు. ఎపియుడబ్ల్యుజె మండల కమిటీ సభ్యులు రుపమోహన్, శ్రీనివాసులు, వెంకటేష్, సంజప్ప, లక్ష్మన్న, రూబేను పాల్గొన్నారు.



సొసైటీ అధ్యక్ష పదవికి రాజీనామా..?

- సచివాలయ కన్వీనర్‌కు రాజీనామా..?

- కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు గ్రూపులో ఆందోళన

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కప్పట్రాళ్ల మద్దిలేటి నాయుడు సోదరుడు దివాకర్ నాయుడు కుటుంబం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ గ్రూపుగా కొనసాగుతున్నారు. వైసిపి గ్రామ సచివాలయ కన్వీనర్, దేవనకొండ సహకార సొసైటీ అధ్యక్షులుగా కొనసాగుతున్న దివాకర్ నాయుడు తల్లి లక్ష్మీదేవి వ్యక్తిగత కారణాలు, సమస్యలతో రాజీనామా చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. వారి గ్రూపు ఆందోళన వ్యక్తం చేస్తోంది. మండలంలో కప్పట్రాళ్ల, కరివేముల, ఐరన్‌బండ బి సెంటర్, జిల్లేడుబుడకల, బేతపల్లి, చెల్లెల చెలిమల తదితర పంచాయతీల్లో వారికి ప్రత్యేక గ్రూపు ఉంది. ఈ నేపథ్యంలో అధిష్టానం, వైసిపి పెద్దలు రాజీనామాలను ఉపసంహరిస్తారా లేదో వేచి చూడాలని వారి గ్రూపు చర్చించుకుంటోంది. బెయిల్‌పై వచ్చిన వారి కుటుంబం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవకు అంకితం అవుతున్నారు. పార్టీలకతీతంగా సొసైటీ పరిధిలో రైతులందరికీ పంట రుణాల మంజూరు, ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడానికి మాజీ సర్పంచి, కప్పట్రాళ్ల గ్రామ సచివాలయ కన్వీనర్ దివాకర్ నాయుడు సహాయ, సహకారాలు అందిస్తున్నారు. గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్నారు. వైసిపి నుంచి మరో పార్టీలోకి మారాలని ఎవరైనా ఒత్తిళ్లకు గురి చేస్తున్నారా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



లక్ష్మీదేవి



దివాకర్ నాయుడు

గొర్రెలు, మేకల దాణా పంపిణీ

హోళగుంద : మండలంలోని నెరణికి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డిప్ సంస్థల ఆధ్వర్యంలో గురువారం మేకలు, గొర్రెలకు దాణా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డిప్ సంస్థ ప్రతినిధి నాగరాజు మాట్లాడారు. దేశం వ్యవసాయంతో పాటు పశు పోషణలోనూ అభివృద్ధి సాధించాలని తెలిపారు. గ్రామ పశు సంరక్షణ సహాయకుడు మడివాలప్ప మాట్లాడుతూ... పోషక విలువలతో కూడిన దాణాను రైతులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సోమన్న, ఆర్డిప్ నాగరాజు, మరి మల్ల, రవి, మల్లికార్జున పాల్గొన్నారు.

గ్రామ సేవకుల సమస్యలు పరిష్కరించాలి

- తహశీల్దార్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ప్రతి అధికారికీ సేవలు అందజేస్తున్న గ్రామ సేవకుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం చిప్పగిరి తహశీల్దార్ కార్యాలయం దగ్గర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ నాయకులు కెపి.నారాయణస్వామి, సిఐటియు ఆలూరు నాయకులు షాకీర్, విఆర్‌ఎల సంఘం పత్తికొండ డివిజన్ కార్యదర్శి అశోక్, విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య మాట్లాడారు. గ్రామ సేవకులకు కనీస వేతనం అమలు చేస్తూ, అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ సర్వేలో గ్రామ సేవకుల సేవలు కీలకమైనవని తెలిపారు. వారికి నెల నెల సక్రమంగా వేతనాలను చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అలవెన్సులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తహశీల్దార్ లక్ష్మి నారాయణ హామీఇచ్చారు. గ్రామ సేవకులు ఎల్లప్ప, గోవిందు, రవి, అశోక్, సురేంద్ర, హనుమయ్య, బ్రహ్మయ్య పాల్గొన్నారు. **హోళగుంద** తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ దినేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, వెంకటేష్, విఆర్‌ఎల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య మాట్లాడారు. తలారి సిద్ధలింగ, రాఘవేంద్ర, సిద్ధలింగమ్మ, పంపా, రామాంజనేయులు, లింగప్ప పాల్గొన్నారు. **హాలహర్విలోని** తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి కృష్ణ, విఆర్‌ఎలు బసవ, మహేష్, అంజి పాల్గొన్నారు. **ఆలూరులో** తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణస్వామి, విఆర్‌ఎల సంఘం డివిజన్ అధ్యక్షులు అశోక్ మాట్లాడారు. సిఐటియు మండల నాయకులు షాకీర్, చెన్నప్ప, కోటప్ప, తిమ్మప్ప పాల్గొన్నారు.



ఆలూరులో వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

తండ్రిని మించిన తనయుడు ముఖ్యమంత్రి జగన్

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

- ఘనంగా జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మంత్రాలయం

తండ్రిని మించిన తనయునిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక రాఘవేంద్ర సర్కిల్లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైసిపి మండలాధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, పెట్రోలు బంక్ శీను, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో శీను పెట్రోల్ బంకు నుంచి రాఘవేంద్ర సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రాఘవేంద్ర సర్కిల్‌లో పెట్రోలు బంక్ శీను, బొంబాయి శివ, న్యూ రాఘవేంద్ర భవన్ హోటల్ నిర్వాహకులు కాశీం పీరా అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువా, గజమాలతో సన్మానించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మరో సారి జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. టెక్నాలజీ పెరిగిన నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ట్యాబ్‌లు పంపిణీ చేస్తే మంచిని మరచి విద్యార్థులు బూత్ బొమ్మలు చూసి చెడిపోతున్నారని ప్రతిపక్ష పార్టీ టిడిపి ఆరోపించడం ఏమిటని ప్రశ్నించారు. అంతకుముందు తుంగభద్ర గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎస్ఐ వేణుగోపాల్ రాజ్, కిరణ్, మండల విద్యాధికారులు మోహనుద్దీన్, రాఘన్న, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి జ్యూస్ అందజేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, సునీల్ కుమార్, సయ్యద్ చాంద్ పాల్గొన్నారు. **చిప్పగిరిలో** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51వ పుట్టినరోజు వేడుకలను జూటూరు మారయ్య ఆధ్వర్యంలో వైసిపి ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జగన్ ఫ్లెక్సీలు చేత పట్టుకొని కేక్ కట్ చేశారు. అనంతరం దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, ఎంపిపి జూటూరు హేమలత, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య మాట్లాడారు. మంత్రి గుమ్మనూరు జయరామ్ నాయకత్వంలో వైసిపికి సైనికుల్లాగా పని చేస్తామన్నారు. సొసైటీ మాజీ ఛైర్మన్ నిరంజన్ ప్రసాద్, వైస్ ఎంపిపి నరసింహులు, సర్పంచులు నీలకంఠ, గోవిందరాజులు, భీమా, ఎంపిటిసిలు భీమ లింగ, సుంకన్న, బూత్ కన్వీనర్ రాజన్న, నాయకులు ప్రకాష్ రెడ్డి, ధర్మేంద్ర, లాలూ స్వామి, లింగన్న, షేకన్న, శ్రీధర్, రమేష్, నాగరాజు పాల్గొన్నారు. **ఆలూరులో** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. చిప్పగిరిలో ఉమ్మడి జిల్లాల పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు, చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు డప్పులతో ఊరేగింపుగా ప్రధాన రహదారి గుండా తన స్వగృహానికి చేరుకొని కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులతో కలిసి ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లను అందజేశారు. వైసిపి మండల మాజీ కన్వీనర్ ఓబులేసు, బినిగేరి సర్పంచి వెంకటేశులు, మొలగవల్లి రామాంజనేయులు, లోకనాథ్, నాగప్ప, ఉప సర్పంచి పెద్దయ్య, సేనాపతి, ఆస్పరి ప్రకాష్, విద్యాకమిటీ ఛైర్మన్ గంగాధర్, శ్రీరాములు, పెద్దయ్య, వెంకటేష్, లక్ష్మీనారాయణ, చంద్ర, హనుమంతు, రాము పాల్గొన్నారు. **ఆలూరులోని** భవిత పాఠశాలలో మూగ, చెవుడు, విద్యార్థులతో కలిసి ఎంఇఒలు కోమలదేవి, చిరంజీవి రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి జిల్లా కోశాధికారి కాపు మధుసూదన్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు అందజేశారు. భవిత పాఠశాలకు ఒక బీరువా, మౌత్ పీస్ రూ.13 వేల విలువ చేసే సామగ్రిని అందజేశారు. శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు గోవిందప్ప, ఉపాధ్యాయులు రామదాసు, అరుణజ్యోతి, మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు ఈరన్న పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని జిల్లేడుబుడకల గ్రామంలో వైసిపి జిల్లా మహిళా అధ్యక్షులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. చెల్లెల చెలిమల, బంటుపల్లి, పి.కోటకొండ, కరివేముల గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు వైసిపిలో చేరాయి. వారికి పార్టీ కండువాలను వేశారు. దేవనకొండ ఎంపిటిసి తపాల శ్రీనివాసులు, తెర్నేకల్ మాజీ సర్పంచి రాజన్న, నల్లచెలిమల మధ్యాహ్నమయ్య, పి.కోటకొండ భాస్కర్, చెల్లెల చెలిమల మాజీ ఎంపిటిసి చెన్నకేశవులు గౌడ్ పాల్గొన్నారు. **కోసిగిలోని** వైఎస్ఆర్ సర్కిల్‌లో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ముందుగా శ్రీఆంజనేయ స్వామి విగ్రహం, వాల్మీకి మహర్షి విగ్రహం, కీర్తిశేషులు వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. అలాగే సచివాలయం-2లో సిబ్బంది, వలంటీర్లు కేక్ కట్ చేశారు. ఎంపిపి ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నరసింహులు, మంగమ్మ, ఎన్.నాగరాజు, జగదీష్ స్వామి, మాణిక్యరాజు, సౌఖత్ అలీ, బుళ్లి నరసింహులు, హోళగుంద కోసిగయ్య, కాంట్రాక్టు నాగరాజు, సోఫీ, చింతకుంట ఈరన్న, లంకారెడ్డి, కొరివి నాగరాజు, గానుగ వీరస్వామి, ప్రవీణ్ కుమార్, నేలకోసిగి లక్ష్మన్న, శివారెడ్డి, ఐరన్‌గల్లు రామాంజి, సోషల్ మీడియా వారియర్స్ లోకరెడ్డి, సునందరాజు, యూసుఫ్, బాబు రెడ్డి, నరసప్ప పాల్గొన్నారు. **పెద్దకడబూరులో** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే ఉచిత ట్యాబులను వైసిపి నాయకులు పంపిణీ చేశారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, మాజీ ఎంపిపి రఘురాం, ముక్కరన్న, అరాలప్ప పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కౌతాళంలో వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. సర్పంచి పాల్ దినకరన్ వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు తినిపించారు. చౌదరి బసవరాజు, భీమేష్, వెంకట రామరాజు, పూజారి లింగన్న, కబ్బేరు ఈరన్న, హుసేని, ఉమాపతి పాల్గొన్నారు. అలాగే రౌడూరు హైస్కూల్లో కేక్ కట్ చేసి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, నర్సారెడ్డి, సోమిరెడ్డి, గంగన్న పాల్గొన్నారు.




మంత్రాలయంలో ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి




ఎమ్మిగనూరులో రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న జగన్మోహన్ రెడ్డి



చిప్పగిరిలో కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న ప్రజాప్రతినిధులు



ఆలూరులో కేక్ కట్ చేస్తున్న చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి



కౌతాళంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కోసిగిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఆలూరులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న కాపు మధుసూదన్ రెడ్డి





సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మున్సిపల్ చైర్ పర్సన్ తదితరులు

పూర్తి కాని పాఠాలు

- వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత - సమీపిస్తున్న పది పరీక్షలు



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పదో తరగతి వార్షిక పరీక్షలకు మార్చి నెలలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వం టైం టేబుల్‌ను విడుదల చేసింది. ఇప్పటి వరకూ పాఠాలు పూర్తి కాలేదు. ఉపాధ్యాయుల కొరత వేధిస్తుండటంతో పాఠాలు పూర్తి కావడం సందిగ్ధంగా మారింది. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. మార్చి 18 నుంచి 30 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబరు నెలాఖరు లోపు పాఠాలు పూర్తి కావాలి. జనవరి మొదటి వారం నుంచి వంద రోజుల ప్రణాళిక అమలుకు చర్యలు చేపట్టాలి. ఇప్పటి వరకు చాలా పాఠశాలల్లో 60 శాతం సిలబస్ పూర్తి చేశారు. మరో 20 రోజుల్లో సెలవులు ఎక్కువగా ఉన్నాయి. మిగిలిన రోజుల్లో 40 శాతం పాఠాలు పూర్తి చేయడం కష్టమే 'వంద' రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయకుంటే గతేడాది మాదిరిగానే ఫలితాల జాబితాలో కర్నూలు, నంద్యాల జిల్లాలు చివరి స్థానంలో నిలవడం ఖాయమని విద్యా నిపుణులు పేర్కొంటున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధిస్తామని అధికారులు ఏటా ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పోల్చితే ఉమ్మడి కర్నూలు జిల్లా చివరి స్థానంలోనే ఉంటోంది. 2021-22లో ఉమ్మడి జిల్లా పరిధిలో ఫలితాలు ప్రకటించగా 58 శాతం ఫలితంతో 11వ స్థానంలో నిలిచింది. 230422-23లో కర్నూలు, నంద్యాల జిల్లాలకు వేర్వేరుగా ఫలితాలు ప్రకటించారు. కర్నూలు జిల్లా 60.50 శాతంతో 25వ స్థానం, నంద్యాల 60.39 శాతంతో 26వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠ శాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్నత పాఠశాలల్లో 14,618 పోస్టులు ఉండగా 11,016 మంది విధులు నిర్వహిస్తున్నారు. నంద్యాల డివిజన్‌లో 368, డోన్ డివిజన్‌లో 461, కర్నూలు డివిజన్‌లో 434, ఆదోని డివిజన్ పరిధిలో 1438 మంది ఉపాధ్యాయుల కొరత ఉందని విద్యాశాఖ లెక్కలు చెబుతున్నాయి. కర్నూలు, డోన్, నంద్యాల డివిజన్లలో 50 శాతం ఖాళీలుండగా ఆదోని డివిజన్‌లో 50 శాతం మంది ఉపాధ్యాయులు అవసరమని అధికారులు చెబుతున్నారు. గణితానికి సంబంధించి ఆదోని డివిజన్‌లో 31 మంది, కర్నూలు డివిజన్‌లో 21 మంది, నంద్యాల డివిజన్‌లో 14 మంది, డోన్ డివిజన్‌లో ఆరుగురు ఉపాధ్యాయుల కొరత ఉన్నారు. భౌతిక శాస్త్రానికి సంబంధించి ఆదోని డివిజన్‌లో 23 మంది, కర్నూలు, నంద్యాల డివిజన్లలో ఏడుగురు, డోన్ డివిజన్‌లో ముగ్గురు ఉపాధ్యాయుల కొరత ఉంది. జీవశాస్త్రానికి సంబంధించి ఆదోని డివిజన్‌లో 24 మంది, కర్నూలు డివిజన్‌లో 9 మంది, నంద్యాల డివిజన్‌లో ఏడుగురు, డోన్ డివిజన్‌లో ముగ్గురు ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు. సాంఘిక శాస్త్రానికి సంబంధించి ఆదోని డివిజన్‌లో 11, కర్నూలు డివిజన్‌లో 17, నంద్యాల డివిజన్‌లో ఏడుగురు ఉపాధ్యాయులు కొరత ఉన్నారు. ఇంగ్లీషుకు సంబంధించి ఆదోని డివిజన్‌లో 151 మంది, కర్నూలు డివిజన్‌లో 13, నంద్యాల డివిజన్‌లో 10, డోన్ డివిజన్‌లో ముగ్గురు ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు. తెలుగుకు సంబంధించి అత్యధికంగా ఉపాధ్యాయ ఖాళీలున్నాయి. ఆదోని డివిజన్‌లో 75 మంది, కర్నూలు డివిజన్‌లో 32 మంది, నంద్యాల డివిజన్‌లో 26 మంది, డోన్ డివిజన్‌లో 17 మంది ఉపాధ్యాయుల కొరత ఉంది. హిందీకి సంబంధించి కూడా అత్యధికంగా ఖాళీలు ఉన్నాయి. ఆదోని డివిజన్‌లో 106 మంది, కర్నూలు డివిజన్‌లో 26 మంది, నంద్యాల డివిజన్‌లో 25 మంది, డోన్ డివిజన్‌లో 39 మంది ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు. ఉపాధ్యాయుల కొరత, నాడు-నేడు పనుల నిర్వహణ, బోధనేతర పనులు ఇబ్బందికరంగా మారాయని సీనియర్ ఉపాధ్యాయులు చెబుతున్నారు. దీంతో పదో తరగతి విద్యార్థులకు పాఠాలు ఇప్పటి వరకూ పూర్తి కాలేదు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.

పండగలా జగనన్న పుట్టినరోజు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - విలేకరులు

నంద్యాల కలెక్టరేట్ : జననేత జగనన్న పుట్టినరోజు రాష్ట్ర ప్రజలందరికీ ఒక పండుగ రోజు అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ ఫలాలను చేర్చిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని, రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అధికార పీఠాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మబ్బున్నిసా,రాష్ట్ర బెస్త సంగం డైరెక్టర్ చంద్ర శేఖర్,రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత, అమృతరాజ్, ఎంఎస్ఎంఇ డైరెక్టర్ కాజీ అబ్దుల్ కలాం, రామలింగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగి శెట్టి శ్రీధర్, పామ్ శవాలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, పున్న శేషయ్య, జకీర్ హుషేన్ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు టివి రమణ క్రిస్టియన్ మైనారిటీ జనరల్ సెక్రటరీ కారు రవికుమార్,మున్సిపల్ కౌన్సిలర్స్, కోఆప్షన్ నెంబర్లు, వార్డు ఇన్చార్జిలు, వైసిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు. **రుద్రవరం:** మండలంలోని హరినగరం గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వైసీపీ నాయకుడు సవరం నాగ ముని ఆధ్వర్యంలో గ్రామంలోని కమ్యూనిటీ హాల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సవరం నాగ ముని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలకాలం ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకో వాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య, గ్రామ పొదుపు ఐక్య సంఘం అధ్యక్షురాలు శీలం రాణి పలువురు గ్రామస్తులు చిన్నారులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి మాట్లాడారు. జడ్పి టిసి సభ్యురాలు సుబ్బ లక్ష్మమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గరుడ దీవెనమ్మ ,వైసీపీ నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్ ,సురేష్ బాబు, సైకిల్ షాప్ మహ బూబ్ వలి ,నామాల మహేష్, కోనేటి శ్రీనివాసులు, బాలు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మిగతా 6వ పేజీలో...

ఉరితాళ్లతో..

- పదో రోజు అంగన్వాడీల నిరసన
- రోజురోజుకు పెరుగుతున్న ప్రజా సంఘాల మద్దతు



కొలిమిగుండ్ల : మెడకు ఉరితాళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - విలేకరులు

అంగన్వాడీలు నిరవధిక సమ్మెను పదవ రోజు మెడకు ఉరితాళ్లు వేసుకొని, ఒంటి కాలి మీద నిలబడి, మానవహారం, ర్యాలీలతో నంద్యాల జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించ డంలో రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తిన్నట్లు ఉందని మండిపడ్డారు.

నంద్యాల కలెక్టరేట్: నంద్యాల జిల్లా కేంద్రంలో అంగన్వాడీలు వినూత్న నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సీఎం జగన్ పుట్టినరోజు కావడంతో మెడకు ఉరితాళ్ళు వేసుకొని ముఖ్యమంత్రికి తమ నిరసనను తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఆయాలు టీచర్లు మండిపడ్డారు. గత పది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకునీరు ఎక్కినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నుండి మొండి వైఖరి వీడి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అంగన్వాడీలు విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లా కేంద్రం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నాగరాజు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దర్శనం, లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, పట్టణ కోశాధికారి పి వెంకట లింగం, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మల, ప్రాజెక్టు కార్యదర్శి సునీత మాట్లాడుతూ సిఎం జగన్ ఇచ్చిన హామీలు నాలుగున్నర సంవత్సరాలు పూర్తయిన నేటి వరకు అమలు చేయకపోవడం వల్లే గత్యంతరం లేక అంగన్వాడీలు సమ్మె లోకి వెళ్లారని అన్నారు. గత పది రోజుల సమ్మెలో అనేక రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ.26,000, రిటర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటి, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు, తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు నాగరాణి, ప్రాజెక్టు నాయకురాలు ప్రసన్న, సారమ్మ, లలితమ్మ, కాశమ్మ, మదర్ బి, సరస్వతి, లతోపాటు 300 మంది అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు. **అంగన్వాడీల సమ్మెకు పలువురు మద్దతు :** అంగన్వాడీలు పది రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు పలువురి నుండి మద్దతు పెరుగుతోంది. అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా ఆలమేవా అధ్యక్షుడు అబులైజ్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గంగాధర్ శెట్టి పాల్గొని సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె న్యాయమైనదేనని, వారు గొంతేమ్మ కోర్కెలు కోరడం లేదని ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ ల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్ నందు మానవ ఆహారము అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు మెడకు ఉరితాళ్లు తగిలించుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పి.దావీదు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు తీర్చేంతవరకు పోరాటము ఆగదన్నారు. తక్షణమే కనీస వేతనం అమలు చేసి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మావతి, రేణుక, రామలక్ష్మి, శ్రీదేవి, లీలావతి, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం:** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజెంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డికి తాసిల్దార్ కార్యాలయం దగ్గర అంగన్వాడీలు వినతి పత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లి న్యాయం చేయాలని అంగన్వాడీలు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామ చంద్రుడు, అంగన్వాడీ నాయకురాలు మనోజ, బీబి, పద్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేసి అక్కడినుండి పాణ్యం బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిఐటియు మండల కార్యదర్శి కె భాస్కర్ హాజరై మాట్లాడారు. **మహానంది :** మహానంది క్షేత్రంలోని నంది సర్కిల్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు మానవహారంతో నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిగతా 6వ పేజీలో...

కార్పొరేట్‌కు ధీటుగా

ప్రభుత్వ పాఠశాలలు

ట్యాబ్‌ల పంపిణీలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ట్యాబులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పొదుపు భవనంలో ఎంఇఒ స్వరూప ఆధ్వర్యంలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, ఎంపీడీవో శివరామయ్య, తాహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు సుబ్బలక్ష్మమ్మ, ఎంపీపీ మానసవీణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ దీవెనమ్మ, వైసిపి నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **సంజామల :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. **రుద్రవరం :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన జరుగుతుందని జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు అన్నారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం ఈ విద్యాసంస్థరానికి గాను మొదటి విడతగా 440 ట్యాబ్‌లు మంజూరు కాగా 170 ట్యాబ్‌లను వారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. మిగిలినవి త్వరలోనే అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టాలమ్మ ఆలయచైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంఈఓ లక్ష్మి, తాహసిల్దార్ రవీంద్ర ప్రసాద్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, ఉపాధ్యాయుడు దస్తగిరి రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు జాకీర్ హుస్సేన్, కొల్లం పుల్లయ్య, బైరి బ్రహ్మం, కార్యకర్తలు ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. అనంతరం రుద్రవరం నుంచి అప్పనపల్లి మీదుగా పెద్ద కబులూరు వరకు నిర్మించిన బీటీ రోడ్డును వారు ప్రారంభించారు. నాయకులు పాల్గొన్నారు.

మిగతా 6వ పేజీలో...

నబిసా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నబిసా కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని కొండపేటలో నివాసం ఉంటున్న నబిసా కుటుంబాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరామర్శించారు. ఇటీవల నంద్యాల సమీప ంలోని నూనెపల్లె దగ్గర నబిసా కుమారుడు కుమారుడు ఇక్బాల్ రోడ్డు ప్రమా దంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం నాడు నబిసా నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శిం చారు. నబిసాకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, భానుముక్కల సహకార పరపతి సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఎంపిటీసీ అబ్దుల్ తాహిర్, పోలూరు కృష్ణ, సాదక్,తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని చింతలయపల్లి గ్రామానికి చెందిన వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి తమ్ముడు అంబటి చంద్రమోహన్ రెడ్డి కుమార్తె భార్గవి వివాహానికి రాజకీయ ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను వధువు భార్గవి, వరుడు రవీంద్ర కాంత్ రెడ్డిలను ఆశీర్వదించారు. గురువారం నాడు తాడిపత్రిలోని ఏఎన్ఆర్ కళ్యాణ వేదిక నందు వివాహం జరిగింది. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, తాడపత్రి కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, జడ్పీ చైర్మన్ పాపి రెడ్డి, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి, చల్లా శ్రీలక్ష్మి దన్నవాడ గోవిందప్ప, వద్దిరాల లక్ష్మయ్య యాదవ్, వద్దిరాల ఆంజనేయులు యాదవ్, రాంకో సిమెంట్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజ్, జీఎం రవి కుమార్, పేరం సత్యనారాయణరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, నందిపాడు సర్పంచ్ గురివిరెడ్డి, పెద్ద వెంతుర్ల వెంకటేశ్వర్రెడ్డి, ఇటిక్యాల బాల్ రెడ్డి, అంకిరెడ్డి, పల్లె రామ్మోహన్ రెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి, బీవీ జగన్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివిధ గ్రామాల వైసిపి నాయకులు అంబటి చంద్రమోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



వధూవరులతో రాజకీయ ప్రముఖులు

శాస్త్రీయ విజ్ఞానంతోనే దేశాభివృద్ధి : డిఎస్‌పి



మాట్లాడుతున్న డిఎస్‌పి వై. శ్రీనివాస్ రెడ్డి

ప్రజాశక్తి - డోన్

శాస్త్రీయ విజ్ఞానంతోనే దేశాభివృద్ధి జరుగుతుందని, పాఠశాల స్థాయిలోనే విద్యార్థులందరూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, మూఢనమ్మకాలను విడనాడాలని డోన్ డిఎస్పి వై.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం డోన్ పట్టణంలోని శ్రీ సుధా పాఠశాలలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మాణిక్యం శెట్టి అధ్యక్షతన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఎంఇఒ ప్రభాకర్, శ్రీ సుధా పాఠశాల కరస్పాండెంట్ సుదర్శన్, వేణుగోపాల్, హెచ్ఎంలు రామ నర్సప్ప, సురేష్ బాబులు ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. యుటిఎఫ్ రాష్ట్ర అడిట్ కమిటీ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే విద్యార్థులలో పోటీతత్వం పెరగాలని, అందుకు విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని చెప్పారు. అనంతరం టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి జి.రామమూర్తి, యుటిఎఫ్ మాజీ గౌరవాధ్యక్షులు ఎన్ఎస్ బాబు, నాయకులు లక్ష్మీ నాయక్, జిల్లా కార్యదర్శి బివై సుబ్బరాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహానంది : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు సంబరాలలో భాగంగా మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలను మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో జరిపినట్లు సమన్వయ కర్త పి. గోపాల్ తెలిపారు. ఈ పోటీలో మొదటి, రెండవ బహుమతులను తిమ్మా పురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ ప్రదర్శించిన అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. విజేతలకు మహానంది మండలం జడ్పీటీసీ మహేశ్వర రెడ్డి, ఎంపీడీఓ శివ నాగ జ్యోతి, సర్పంచ్ శ్రీలక్ష్మి చేతుల మీదుగా మొమెంటో, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, ఎంఈఓ రామ సుబ్బయ్య, లింగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగునీరిచ్చి పంటలను కాపాడాలి

- రైతు సంఘం, వ్యకాసం ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో




ఆత్మకూరు నంద్యాల రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు మండలం లోని సిద్దాపురం ఎత్తిపోతల పథకం ద్వారా పంట కాల్వలకు సాగునీరు విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహ నాయక్‌లు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బాపనంతాపురం గ్రామంలో ఎపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతులు నంద్యాల-ఆత్మకూర్ రహదారిపై మూడు గంటలకు పైగా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని ముష్టపల్లె, సిద్ధపల్లె, బాపనతాపురం, నల్లకాలువ, కొత్త రామాపురం, కరివేన గ్రామాల్లో వందల ఎకరాల్లో రైతులు వివిధ రకాల పంటలు సాగు చేశారన్నారు. వర్షాభావ పరిస్థితులు అనుకూలించకపోవడంతో పాటు చెరువులలో నీరు ఉన్నా రైతుల పొలాలకు అందించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వలన పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. ప్రస్తుతం సిద్దాపురం చెరువులో ఉన్న నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. స్థానిక తహసిల్దార్ ఉమారాణి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం మండల అధ్యక్షులు మాభాష, కార్యదర్శి వీరన్న, నాయకులు ఎ.రణధీర్, ఎ.సురేంద్ర, రాజేంద్ర, బాపనంతపురం గ్రామ సర్పంచ్ దర్గయ్య, బాపనంతపురం, నల్లకాలువ, కొత్త రామాపురం గ్రామాల రైతులు డీలర్ ప్రసాద్, శివారెడ్డి, ఎం.తిరుపాలు, ఏ.శీను, నాగన్న, ప్రసాద్, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, రాజారావు, మల్లయ్య, గోవిందు, బాలస్వామి, బాల నరసింహులు, జమ్ములయ్య, వెంకటేశ్వర్లు, చెంచన్న తదితరులు పాల్గొన్నారు.

'యువగళం' నవ శకానికి నాంది

- మాజీ ఎమ్మెల్యే బిసి



ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ చరిత్రలో నవశకానికి నాంది పలికిందని, 100 రోజుల్లో టిడిపి అధికారంలోనికి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాదయాత్రతో యువనేత నారాలోకేష్ పరిపూర్ణ నాయకుడిగా ఎదిగారని తెలిపారు. విజయనగరం జిల్లా, భోగాపురం మండలం, పోలిపల్లిలో జరిగిన యువగళం విజయోత్సవ సభ విజయవంతమైన సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి యువనేత లోకేష్ పాదయాత్రపై ప్రశంసలు కురిపించారు. 226 రోజులు, 95 నియోజకవర్గాలు, 2108 గ్రామాల్లో మొత్తం 3 వేల 132 కి.మీ. పాదయాత్ర చేసి లోకేష్ చరిత్ర సృష్టించారని తెలిపారు. పాదయాత్రలో జనం సమస్యలను తెలుసుకున్న యువనేత లోకేష్ జనం గుండెచప్పుడుగా మారారని, లోకేష్ యువనేత కాదని, జననేత అని బీసీ పేర్కొన్నారు. పోలిపల్లిలో జరిగిన యువగళం ముగింపుతో రాబోయే ఎన్నికల్లో సైకో జగన్ పాలన తొలగింపు ఖాయమన్నారు. లక్షలాదిగా తరలివచ్చిన టీడీపీ , జనసేన కార్యకర్తలతో పోలిపల్లి జనసునామీని తలపించిందని, ఈ జన ప్రభంజనం ద్వారా వందరోజుల్లో టీడీపీ, జనసేన సారథ్యంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని బీసీ దీమా వ్యక్తం చేశారు.



విబిఆర్‌ను పరిశీలించిన డ్యామ్ సేఫ్టీ కమిటీ

ప్రజాశక్తి - వెలుగోడు


వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను గురువారం డ్యామ్ సేఫ్టీ కమిటీ స్థానిక తెలుగంగ అధికారులతో కలిసి పరిశీలించింది. రిజర్వాయర్‌లోని ప్రధాన గేట్లతోపాటు స్పిల్ వే గేట్లను కూడా వారు క్షుణ్ణంగా పరిశీలించారు. డ్యామేజ్, మరమ్మత్తులకు గురైన వాటిని గుర్తించి, అవసరమైన వాటికి అంచనాలను తయారు చేసి ప్రపంచ బ్యాంకుకు నివేదికను పంపుతామని సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ తెలిపారు. ప్రతిపాదనలు ఆమోదమైన వెంటనే పనుల నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. ఈ పరిశీలన కమిటీలో రిటైర్డు చీఫ్ ఇంజనీర్లు జానకిరామ్, బిఎస్ఎన్ రెడ్డి, ఈశ్వర్, రిటైర్డ్ జీఎస్ఐ డైరెక్టర్ జనరల్ ఎం.రాజు, కెవి రమణమూర్తి, సిడబ్ల్యూ ఆర్‌పిఎస్‌పి రామరాజు, కె.సత్యనారాయణ, రౌతు సత్యనారాయణ, ప్రొఫెసర్ ఎస్కే ప్రకాష్, ఎండి యాసిన్, వెంకటరమణయ్య, సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ డిఈఈలు వి.రమేష్, వెంకటరమణ, ఏఈఈ శరభ రెడ్డి, ఉదయ్ కుమార్, ఇలియాస్ ఖాన్, శివ నాయక్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోలును సద్వినియోగం చేసుకోండి

- జిల్లా అగ్రి ట్రేడ్, మార్కెటింగ్ అధికారి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రస్తుతము మార్కెట్‌లో ప్రత్తి ధర కనీసమద్దతు ధర రూ.6,620 (పొట్టి పింజ రకం) రూ.7020 (పొడవు పింజరకం) కంటే తక్కువ ఉన్నందున నంద్యాల పట్టణంలోని శ్రీ మురారి పవన్ ఆగ్రో టెక్ జిన్నింగు మిల్లు, ఏ.యన్.సి. ఆగ్రో మిల్లు, మారం లక్ష్మీనారాయణ కాటన్ ఇండస్ట్రీస్‌ల నందు కాటన్ కార్పొరేషన్ వారు ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా అగ్రి ట్రేడ్, మార్కెటింగ్ అధికారి, యస్.అబ్దుల్ రహిమాన్ తెలిపారు. గురువారం ఆయన తన ఛాంబర్‌లో మాట్లాడుతూ పత్తిని రైతులు జిన్నింగు మిల్లులకు తెసుకొనివచ్చి గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని సూచించారు. జిన్నింగు మిల్లులకు తీసుకురాదలచిన రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రముల నందు రిజిస్ట్రేషన్ చేయించుకొని జిన్నుంగు మిల్లులకు తీసుకురావాలని తెలిపారు. పత్తికి కనీస నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. ఈ-క్రాపు నందు నమోదు చేసుకొన్న పత్తిని మాత్రమే కొను గోలు చేయబడునన్నారు. పత్తి తేమ శాతం 8శాతం నుండి 12శాతం వరకు మాత్రమే కొనుగోలు చేయడం జరుగునని తెలిపారు. ఈ సమావేశంలో కాటన్ కర్పోరేషణ్ అఫ్ ఇండియా సెంటర్ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.


సాయిబాబా ను దర్శించుకున్న అటవీ శాఖ అధికారి

సాయిబాబా ఆలయాన్ని సందర్శించిన పిసిసిఎఫ్

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైల మండలం సున్నిపెంటలోని షిరిడి సాయిబాబా ఆలయాన్ని గురువారం విజిలెన్స్ అడిషనల్ అటవీశాఖ పిసిసిఎఫ్ అధికారి గోపీనాథ్ సందర్శించారు. సాయిబాబాను దర్శించుకుని పూజలు చేశారు. ముందుగా ఆయనకు ఆలయ మర్యాదలతో పూజారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో పూజారులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఆయనతో పాటు స్థానిక అటవీ శాఖ సిబ్బంది ఉన్నారు.


సిద్ధార్థ చేతుల మీదుగా కాజీగా నియామక పత్రాన్ని అందుకుంటున్న మహమ్మద్ అలీ

మండల ఖాజీగా మహమ్మద్ అలీ

ప్రజాశక్తి - పగిడ్యాల


పగిడ్యాల మండల కాజీగా మహమ్మద్ అలీ నియమితులైనట్లు మాజీ జడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడారు. లక్ష్మాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అలీని మండల కాజీగా నియమితులయ్యారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేస్తున్నారని అన్నారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి చేతుల మీదుగా కాజీ నియామ పత్రాన్ని అందించారని అన్నారు. మహమ్మద్ అలీని మండల కాజీగా నియమించినందుకు ముస్లింలు కతజ్ఞతలు తెలిపారు. నందికొట్కూరు మార్కెట్ డైరెక్టర్ ఉస్మాన్ భాష, విద్యా కమిటీ చైర్మన్ మహబూబ్ బాషా, సచివాలయ కన్వీనర్ వజీర్ భాష, వైసిపి నాయకులు బుసిరెడ్డి, విష్ణువర్ధన్ నాయుడు, శ్రీకాంత్ నాయుడు, రఫీ, ముస్తఫా, మిల్ల కాజా, చంద్రపాల్, జమ్మలయ్య, సునీల్, విజయ రాజు తదితరులు పాల్గొన్నారు.

పొలంబడి ద్వారా అధిక దిగుబడి : ఎడిఎ

ప్రజాశక్తి - ఆత్మకూరు

వైయస్సార్ పొలంబడి ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడి సాధించవచ్చని ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ తెలిపారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో డాక్టర్ వైయస్సార్ పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పొలంబడి ద్వారా విత్తనం నుంచి కోత వరకు రైతులు పాటించాల్సిన విధానాలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి విష్ణువర్ధన్ రెడ్డి, డిఆర్సి హేమలత, ఆత్మకూరు ఆర్బన్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మహబూబ్ బాషా, కౌలు రైతు సంఘం అధ్యక్షులు తపాల అశ్రఫలి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

పండగలా జగనన్న పుట్టినరోజు : ఎమ్మెల్యే


ఆత్మకూర్‌లో..


డోన్ : అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రఫీ

(5వ పేజీ తరువాయి..) **కొలిమి గుండ్లలో..** జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తన కార్యాలయం నందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటసాని ప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పేరం సత్యనారాయణరెడ్డి, సచివాలయాల కన్వీనర్ మొలక రాజారెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, ఆదినారాయణ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, నందిపాడు సర్పంచ్ గురివిరెడ్డి, తుమ్మలపెంట సర్పంచు తోట మల్లేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్, కాటసాని ప్రసాద్ రెడ్డి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగనన్న బాధ్యతలు చేపట్టాక ఆర్థికంగా నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలవటాల తిమ్మారెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **సంజామల:** జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలపాలిట ఆశాజ్యోతి సిఎం జగన్ మోహన్ రెడ్డిని అన్నారు. **డోన్ పట్టణంలో** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ లోని సమైక్యాంధ్ర కట్ట వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు వైఎస్ఆర్ రఫీ మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలును అమలు చేస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. **ఆత్మకూర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా గురువారం ఆత్మకూరు పట్టణంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ.రషీద్‌లు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాల టర్నింగ్‌లోని వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పూలమాలలు వేసి జన్మదిన కేకును కట్ చేశారు. అనంతరం జోహా వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. ఎస్ఆర్‌బిసి కాలనీలో మానవత వృద్ధాశ్రమంలో వృద్ధులకు చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ.రషీద్‌లు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజగోపాల్. కౌన్సిలర్ విజయ్ చౌదరి. పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్. పువ్వాడి భాస్కర్. వైసీపీ జిల్లా నాయకులు తిమోతి, వార్డు కౌన్సిలర్లు ప్రకాష్ రావు. హరి ప్రసాద్. మిట్ట కందాల బత్తుల షఫీవుల్లా, నాయకులు కుదుస్, శాలి పైల్వాన్, రఫీక్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని జై కిసాన్ పార్క్‌లో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్వర్యంలో సిఎం జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వమత పార్థనలు చేశారు. వైసిపి విద్యార్థి విభాగం, యువజన విభాగం, సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంను ప్రారంభించారు. అనంతరం మహిళలు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ ఉపాధ్యక్షులు చింతావిజ్జి, ఉపేంద్ర రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రావూఫ్, లాలు, చాంద్ బాషా, నాయబ్, కో ఆప్షన్ సభ్యులు గఫార్, జెసిఎస్ కన్వీనర్లు ఓంకార్ రెడ్డి, అబూబకర్, నందికొట్కూరు మండల కన్వీనర్ రవి యాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కొత్తపల్లె వైస్ ఎంపిపి సింగారం రంగ, నాయకులు పాల్గొన్నారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ లాలు ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు, గర్భిణులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రెడ్డి ముచ్చుమర్రి భాష, బుల్లెద్దుల రామకృష్ణ, రమేష్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జగన్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. **ప్యాపిలి :** ప్యాపిలిలో జడ్పీటీసీ శ్రీరామ రెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పుల్లారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, వ్యవసాయ సలహా చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి, ఉప సర్పంచ్ భువనేశ్వర రెడ్డిలు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రిష్ణరెడ్డి, కొండయ్య, ప్రభాకర్ రెడ్డి, మస్తాన్ ఖాన్, సోమశేఖర్, నిజాం, బషీర్, జింకల అంజి, ఇమాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జడ్పిటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో పగిడ్యాల మండలంలో ఘనంగా నిర్వహించారు. పగిడ్యాల బస్టాండ్‌లో వైయస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


తాడేపల్లిలో జగనన్న జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి

తాడేపల్లిలో సిఎం జన్మదిన వేడుకల్లో హౌసింగ్ కార్పొరేటర్ డైరెక్టర్

పగిడ్యాల : తాడేపల్లిలో గురువారం జరిగిన జగనన్న జన్మదిన వేడుకల్లో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి పాల్గొన్నారు. అనంతరం రమాదేవి మాట్లాడారు. సిఎం జగనన్న జన్మదిన వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం మేరకు తాడేపల్లికు వెళ్లినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి జగనన్న కాలనీలోని గృహ నిర్మాణ సమస్యలపై వివరించా మన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించేందుకు సిఎం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారని ఆమె పేర్కొతన్నారు.


కొలిమిగుండ్ల: కేక్ కట్ చేస్తున్న జడ్పి చైర్మన్ ప్రజాప్రతినిధులు




ప్యాపిలిలో..


సంజామలలో..


పగిడ్యాల : కేక్ కట్ చేస్తున్న జడ్పిటిసి పుల్యాల దివ్య, మాజీ జడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి


రుద్రవరంలో..


వినతి పత్రం ఇస్తున్న విఆర్ఎల సంఘం నాయకులు

అర్హులైన విఆర్ఎలకు విఆర్ఓ పోస్టులు ఇవ్వాలి

- విఆర్ఎల సంఘం డిమాండ్

ప్రజాశక్తి - బేతంచెర్ల

రెవెన్యూ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసి, ఖాళీగా ఉన్న వీఆర్వో పోస్టులను అర్హత గల వీఆర్ఏలకు ఇస్తూ వర్తింపజేయాలని విఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు నందిపల్లె నాగేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న పోస్టులను అర్హత గల వీఆర్ఏలకు వర్తింపజేయాలని, న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని పాలక ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విన్నవించినా పెడచెవిన పెట్టడం సరైనది కాదన్నారు. నామినీలుగా పని చేస్తున్న విఆర్ఏలకు విఆర్ఏలుగా అవకాశం కల్పించాలన్నారు. అనంతరం తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో బాల తిమ్మయ్య, రహమతుల్లా, చిన్నన్న, మధు, బాలమ్మ, మద్దిలేటి స్వామి, మద్దిలేటి, మాబు, ఆలిం భాష, నాగలక్ష్మి, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కాటసానికి వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

1వ తేదీనే జీతాలు చెల్లించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, సరెండర్ లీవు, ఏపీ జి ఎల్ ఐ, పి.ఆర్.సి బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ నందాల జిల్లా సహాధ్య క్షులు కే సత్య ప్రకాష్,మండల అధ్యక్షుడు ఎన్ ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం యుటిఎఫ్ నాయకులు కాటసాని రామిరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి ఇప్పుడు మాట మార్చారని తెలిపారు. హిమాచల ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సిపిఎస్ రద్దు కొరకై అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దుచేసి ఓకే అమలు చేసి తన మాట నిలబెట్టుకోవాలన్నారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శి ఎం విజయకుమార్, గౌరవాధ్యక్షులు బి సుధాకర్, సహాధ్యక్షులు శ్రీ కృష్ణయ్య, జిల్లా ఆడిట్ కన్వీనర్ యు దస్తగిరి, జి డేవిడ్, సన్నన్న కే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉరితాళ్లతో..


నంద్యాల జిల్లా కేంద్రంలో వినూత్నంగా అంగన్వాడీల నిరసన


రుద్రవరం: సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ..


5వ పేజీ తరువాయి.. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** సుండి పెంటలోని అంబేద్కర్ సెంటర్‌లో అంగన్వాడీ వర్కర్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రమణమ్మ, కాశమ్మ, ఏఐటియుసి నాయకులు ఓబులయ్యలు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు డ్యాం వ్యూ పాయింట్ ఫోటోగ్రాఫర్స్ సమ్మెలో కూర్చొని సంఘీభావం ప్రకటించారు. **చాగలమర్రి :** స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు, ఎఐటియుసి సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పద్మావతి, వసంత, నాగమణి, వై పద్మావతి, ఎఐటియుసి నాయకులు చంద్రకళ, వహీదా, ఇందుమతిల ఆధ్వ ర్యంలో అంగన్వాడీలు ఒంటి కాలుపై నిలబడి సూర్య నమస్కారం చేస్తూ ప్రదక్షిణలు చేస్తూ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నిరసన దీక్షలకు చిన్నారుల తల్లి తల్లుల నుండి తెలుగుదేశం పార్టీ బీసీ సంఘం దూదేకుల సంఘం వివిధ ప్రజా సంఘాల నేతలు నుండి సంపూర్ణ మద్దతు తెలిపారు. **ఆళ్లగడ్డ:** పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. అంగన్వాడీల సమ్మెకు యుటిఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఐజయ్య, కిషోర్, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి అంగన్వాడి అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, పెద్దక్క, గౌసియా, బద్రుణ్, శశికళ, భారతి తో పాటు సిఐటియు జిల్లా నాయకులు బాల వెంకట్, ఆళ్లగడ్డ సిఐటియు కార్యదర్శి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె** :పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో నిరాహార దీక్ష శిబిరంలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మెడలకు ఉరితాళ్లో బిగించుకొని విన్నూ తన నిరసన వ్యక్తం చేశారు.ఎంపీడీవో కార్యాలయం నుండి పెట్రోల్ బంకు కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, డివిజన్ కార్యదర్శి జే వి సుబ్బయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణి, యూనియన్ సభ్యులు రమాదేవి, వరలక్ష్మి, మల్లేశ్వరి ,శశికళ ,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షెభారాణి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బేతం చెర్లలో మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్కె నాగలక్ష్మి, ఎస్ గుల్జార్బి ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు వైబి వెంకటేశ్వర్లు, నాయకులు మధు శేఖర్, అంగన్వాడిలు రోజా, లక్ష్మీదేవి, మేరీ, రాధాదేవి, సంతోషమ్మ, మధురవాణి, విజయలక్ష్మి, నారాయణమ్మ, మహాలక్ష్మి, ఎల్లమ్మ, విజయమణి, రాధమ్మ, వెంకటలక్ష్మి, కమలమ్మ, కళావతి, మల్లేశ్వరి, ఆదిలక్ష్మి, రామ తులసి, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** సుండి పెంటలోని అంబేద్కర్ సెంటర్‌లో అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగించారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రమణమ్మ, కాశమ్మ, ఎఐటియుసి నాయకులు ఓబులయ్య మాట్లాడారు. సమ్మె శిబిరంలో డ్యాం వ్యూ పాయింట్ ఫొటోగ్రాఫర్స్ కూర్చొని సంఘీభావం ప్రకటించారు. **మిడుతూరు :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి పక్కిరి సాహెబ్, నాయకులు టి.ఓబులేసు, సిఐటియు మండల నాయకులు వెంకట శివుడు, జి.లింగస్వామి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు డి.సుబ్బమ్మ, జి.లక్ష్మి కుమారి, నాయకులు నారాయణమ్మ, ఉమాదేవి, జయమ్మ, రాధిక, భువనేశ్వరి, శైలజ, బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** కొత్తపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు హరిత, మండల నాయకురాలు నాగమణి, రాజమ్మ, అంగన్‌వాడీలు రమణమ్మ, లలితమ్మ, విజయమ్మ, నానెమ్మ, మరియమ్మ, అచ్చమ్మ, ప్రభావతమ్మ, అంకమ్మ, లక్ష్మీదేవి, శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిరవధిక సమ్మె పదో రోజు కొనసాగించారు. అనంతరం గౌడ్ సెంటర్‌లో కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మీదేవి, ప్రమీలమ్మ, సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, యూనియన్ నాయకురాలు కవిత, వాణి, విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సుజాత, సుధారాణి, వెంకటలక్ష్మి, లక్ష్మి, ప్రియాంక, ప్రమీల, రవణమ్మ, అరుణ, తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** బండి ఆత్మకూరు మండల కేంద్రంలో అంగన్‌వాడీలు మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు నాయకులు రత్నమయ్య, రాజు, అంగన్వాడి యూనియన్ లీడర్లు ఆనందమ్మ, వెంకటరమణ, వసంత, శ్యామల, కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు మదార్ బి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే జూపాడుబంగ్లాలో కేజీ రోడ్డుపై మానవహారం నిర్వహించారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు వెంకటరమణమ్మ, ప్రసన్న, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, పద్మావతిలు మాట్లాడారు. **పగిడ్యాల :** పగిడ్యాలలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు సాజిదాబి అధ్యక్షతన ధర్నా నిర్వహించి బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.భాస్కర్ రెడ్డి, అంగన్‌వాడీలు వరలక్ష్మి, పద్మావతమ్మ, ప్రభావతి, నాగమణి, నారాయణమ్మ, స్వర్ణలత, నాగమణి, హైమావతి పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడులో అంగన్‌వాడీలు ఉదయం చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం కర్నూలు-అమరావతి ప్రధాన రహదారిపై అంగన్వాడి టీచర్లు మానవహారం నిర్వహించారు.కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు శివలక్ష్మి, నాగమద్దమ్మ, నాగమణి, రమణమ్మ బాయ్, శ్రీలత, అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

28న కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష

- విఆర్ఎలందరూ పాల్గొని జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - డోన్

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే నిరసన దీక్షను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం, మండల పట్టణ అధ్యక్షులు పి.రామాంజనేయులు, నక్కిశ్రీకాంత్, ప్యాపిలి మండల కార్యదర్శి చిన్నరెహమాన్, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రుడు, శివశంకర వరప్రసాద్‌లు విఆర్ఎలను కోరారు. గురువారం డోన్ తహశీల్దార్ బిఎస్ విద్యాసాగర్‌కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్ఎలు పేరుకు మాత్రమే పార్ట్ టైం ఉద్యోగులని, విధులు మాత్రం రాత్రి, పగలు తేడా లేకుండా కష్టపడి పని చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న భూ సర్వేలో విఆర్ఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి నాడు పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని అనేక రకాల వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచినా ఏ ఒక్కటీ పరిష్కరించ కుండా మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల దగ్గర నిరసన దీక్షలు జరుగుతున్నాయని, జనవరి 5న చలో విజయవాడ కార్యక్రమం, అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుంటే నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో విఆర్ఎలు శివశంకర నాయుడు, లక్ష్మణ మూర్తి, మధు, రంగయ్య, ఉమా కాంతప్ప, రవికుమార్, రాజు, గోపాల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం ఇస్తున్న నాయకులు

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

5వ పేజీ తరువాయి..

పాణ్యం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ట్యాబ్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్యాబ్‌ల పంపిణీ ద్వారా పిల్లల్లో సృజనాత్మకత మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కోటయ్య, వైసిపి నాయకులు సూర్య నారాయణ రెడ్డి, చందమామ బాబు,పాలం చంద్ర శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి నంద్యాల పట్టణం పొన్నాపురం కాలనీలోని ఎంపీయూపీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ట్యాబ్‌లను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పరచూరి నారాయణమ్మ, వార్డు ఇంచార్జి శ్రీరాములు, ఎంఈఓ బ్రహ్మం, పాఠశాల హెచ్ఎం, మధుసూదన్ గౌడ్, జంబులయ్యగౌడ్, శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **గడివేముల :** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎంఈఓ విమల వసుంధర దేవి ఆధ్వర్యంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ విమల వసుంధర దేవి మాట్లాడారు. **పాములపాడు:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యకు పెద్దపీట వేస్తున్నారని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ పేర్కొన్నారు. గురు వారం పాములపాడులోని మోడల్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద విద్యార్థి విద్యకు దూరం కాకుండా ఉన్నత స్థాయి చదువులు చదివేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపికృష్ణ, తహశీల్దార్ రత్న రాధిక, ఎంఈఓ బాలాజీ నాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నాగ రవీంద్రుడు, మండల పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, వైసీపీ మండల నాయకులు రమణారెడ్డి, డైరెక్టర్ రామసుబ్బయ్య, నాయకులు బాలేశ్వర్ రెడ్డి, జూటూరు మధు, మాలిక్ భాష, రుద్రవరం సర్పంచ్ రామస్వామి, ఉపేంద్ర, రాజన్న, స్వామి దాసు, జనార్ధన్ రామ్మోహన్ పాల్గొన్నారు. అలాగే వేంపెంట జడ్పీహెచ్ స్కూల్‌లో సర్పంచి మాణిక్యమ్మ ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి సిఎం జగనన్నకు ఎమ్మెల్యే ఆర్థర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే ట్యాబులు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి, మునిసిపల్ ఛైర్ పర్సన్ దాసి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్లు ధర్మా రెడ్డి, మొల్ల జాకీర్ హుస్సేన్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనజ, ఎస్‌సి విభాగం అధ్యక్షులు సగినేల వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గ్రంధి పీరయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బాలస్వామి, విశ్రాంత పోలీసు అధికారి పెరుమాళ్ళ జాన్, విక్టర్, ముజీబ్, ప్రవీణ్, భాస్కర్ రెడ్డి, భాస్కర్, బూశి గౌడ్, జీవన్ సుందర్ రాజు, వెంకటసుబ్బయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. **సంజామల:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి పోచా రమాదేవి, ముక్కామల మాజీ సర్పంచి వెంకట్రాంరెడ్డి, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఎంఈఓ సోమశేఖర్ అధ్యక్షతన 8వ తరగతి విద్యార్థులకు సిఎం పుట్టినరోజు సందర్భంగా ఎంపీడీవో వెంకన్న, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఎంఇఒ సోమశేఖర్‌లు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. శేషారెడ్డి హైస్కూల్ హెచ్ఎం అబ్రహం, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం చంద్రశేఖర్, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు మూర్తి జావలి, వైసిపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, ఎస్ కాజా హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** మండలంలోని వివిధ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జడ్పిటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డిలు ట్యాబులు పంపిణీ చేశారు. సర్పంచులు పెరుమాళ్ళ శేషన్న, సిరిగిరి సుజాత, ఆంజనేయులు, ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓ మురళీమోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, తోకల పీతాంబ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




సంజామల : ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న కెడిసిసి బ్యాంకు డైరెక్టర్




రుద్రవరం : విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, జల వనరుల ప్రభుత్వ సలహాదారుడు ప్రభాకర్ రెడ్డి